దసరా వేడుకల్లో ప్రజాప్రతినిధులు

మందమర్రి : దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్

- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దివాకర్‌రావు, చిన్నయ్య, కోనేరు కోనప్ప

మందమర్రి, అక్టోబర్ 24 : మందిమర్రి పట్ట ణం లో మంగళవారం దసరా వేడుకలను వైభ వంగా జరుపుకున్నారు. స్థానిక సింగరేణి పాఠశాల ఆవ రణలో ఏర్పాటు చేసిన రాంలీలా కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ స్థానిక బీఆర్ఎస్ నా యకులతో కలిసి ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత కృపా కటాక్షంతో సింగరేణి కార్మికులు, వారి కుటుం బాల ప్రజలు, పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండా లన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నా రని పేర్కొన్నారు. దుర్గామాత చల్లని చూపుతో ప్రజలు సుభిక్షంగా ఉండడంతో పాటు రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. అంతకు ముందు వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి రాంలీలా కార్యక్రమం నిర్వహించిన పాఠశాలల మైదానా నికి భక్తులతో కలిసి తీసుకువచ్చారు. అనంతరం రాంలీలా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక కళాకారుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విగ్రహాలు, పటాకులు ఏర్పాటు చేసిన కళాకారులు బృందాన్ని విప్ సుమన్ శాలువాలతో సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. వేలాది మంది తరలిరావడంతో పాఠశాల ఆవరణ కిక్కి రిసి పోయింది. ఎలాంటి అవాంఛనీయ ఘటన లు జరగకుండా మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రకుమార్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ టీసీ వేల్పుల రవి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జే.రవీందర్, ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, టీబీజీకే ఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, రీజి నల్ కార్యదర్శి ఓ.రాజశేఖర్, ఎండీ అబ్బాస్, కొం గల తిరుపతి రెడ్డి, బండారు సూరిబాబు, మద్ది శంకర్, రాంవేణు, ఈశ్వర్ పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా కేంద్రంలో..

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 24 : జిల్లాకేంద్రం లో సోమవారం దసరా వేడుకలు ఘనంగా జరి గాయి. సాయంత్రం విశ్వనాథ స్వామి ఆలయం నుంచి వేంకటేశ్వర స్వామి, విశ్వనాథ స్వామి వారి విగ్రహాలను ప్రధాన అర్చకులు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో కాలేజ్‌రోడ్డులోగల గోదారి తీరంలోని గౌతమేశ్వర స్వామి దేవస్థానం వరకు శోభాయాత్రను నిర్వహించారు. అనం తరం అక్కడే ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, యువ నాయకుడు నడిపెల్లి విజిత్ రావు, కౌన్సి లర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే షమీ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి వేడుక లను ప్రారంభించారు. పలువురు ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

చెడుపై మంచిదే విజయం

బెల్లంపల్లి, అక్టోబర్ 24 : చెడుపై ఎల్లవేళలా మంచి మాత్రమే గెలుస్తుందని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వ ర్యంలో తిలక్‌స్టేడియంలో ఏర్పాటు చేసిన రావ ణాసుర వధ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన హిందూ ఉత్సవ సమితి సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించా రు. అంతకు ముందు విజయ దశమిని పురస్క రించుకుని సీతారాముల స్వామి రథాన్ని ప్రారం భించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, మాజీ ఎమ్మెల్యే అము రాల శ్రీదేవి, కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకు లు, ఉత్సవ సమితి అధ్యక్షుడు కే.నగేశ్ కుమార్, సభ్యులు సూరం లక్ష్మీ నారాయణ, మద్దెర్ల శ్రీని వాస్, కాసర్ల తిరుపతి, బగ్గని శేషుకుమార్, పూదరి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాసంలో ఆయుధ పూజ

కాగజ్‌నగర్, అక్టోబర్ 24 : కాగజ్‌నగర్ పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం ఆయుధ పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, సతీమణి రమాదేవీతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గన్‌మెన్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి : రావణ వధ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

మంచిర్యాల ఏసీసీ : జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, కౌన్సిలర్లు, నాయకులు

కాగజ్‌నగర్ : ఆయుధ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనప్ప, సతీమణి కోనేరు రమాదేవి

ఆదరిస్తే మరింత అభివృద్ధి

పెంచికల్‌పేట్: పోతపల్లి సర్పంచ్ దాసరి చంద్రమౌళిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

- సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

పెంచికల్‌పేట్, అక్టోబర్ 24 : అసెంబ్లీ ఎన్నికల్లో తనను మరోసారి ఆదరిస్తే నియోజకవర్గ అభివృ ద్ధికి మరింత కృషి చేస్తానని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మండలంలోని పోత పల్లి కాంగ్రెస్ సర్పంచ్ దాసరి చంద్రమౌళి, బీజేపీ సీనియర్ నాయకులు దాసరి వైకుంఠం, దెబ్బడ మహేశ్ , మహిళలు వారి అనుచరులతో కలిసి 100 మంది సోమవారం బీఆర్ఎస్‌లో చేరగా ఎ మ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెంచిక ల్‌పేట్‌ను నూతన మండలంగా ఏర్పాటు చేశా మని, అలాగే పెద్దవాగుపై రెండు వంతెనలు, మం డల కార్యాలయాలు, కేజీబీవీ, పెంచికల్‌పేట్ నుం చి కాగజ్‌నగర్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేప ట్టామన్నారు. అందుకు ప్రతిఫలంగా సీఎంకు కానుకగా ఈ మండలం నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా పార్టీలో చే రిన దెబ్బడ మహేశ్ దంపతులు నామినేషన్ ఖర్చులకు రూ. 1116 ఎమ్మెల్యేకు అందజేశారు. అదేవిధంగా గుంట్లపేటకు చెందిన (80) ఏళ్ల వృద్ధురాలు మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచిరావాలని ఆశీ ర్వదించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, సర్పంచ్‌లు జాజిమొగ్గ శ్రీని వాస్, సంజీవ్, సుధాకర్, రాజన్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి మండల కో ఆప్షన్ సభ్యుడు సాజీత్, టీఆర్ఎస్ నాయకులు కార్యక ర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

రాజీవ్‌నగర్‌కు చెందిన యువకులు..

కాగజ్‌నగర్, అక్టోబర్ 24: పట్టణంలోని రాజీవ్‌న గర్‌కాలనీకి చెందిన యువకులు మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్ ఆధ్వర్యంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనప్ప సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కుశ్నపల్లిలో ప్రజలతో మాట్లాడుతున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

హారతి పట్టి.. కుంకుమ పెట్టి..

- కుశ్నపల్లిలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు స్వాగతం
- గ్రామంలో ఎన్నికల శంఖారావం ప్రారంభం

నెన్నెల, అక్టోబర్ 24 : 'హారతి పట్టి.. నుదిట కుంకుమ తిలకం దిద్ది నోట్లో స్వీట్ పెట్టి మా ఓటు మీకే వేస్తాం అన్నా' అంటూ పలువురు మహిళలు బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యకు ఘన స్వాగతం పలికారు. విజయదశమిని పురస్కరించుకొని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయనకు ప్రతి ఎన్నికల్లో కలిసి వచ్చే మండలంలోని కుశ్నపల్లి గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయంలో సోమ వారం ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల శంఖారా న్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటా తి రుగుతూ ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ప లువురు మహిళలు శాలువాలతో సన్మానించా రు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు వస్తున్న ప్రజల ఆదరణ చూసి తట్టుకోలేకే కొందరు కోట్ల రూపా యలతో వస్తున్నారని, ఐన గెలుపు మాత్రం తన దేనన్నారు. జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనా రాయణ, ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ సింగతి శ్యామల, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సాగర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, రైతుబం ధు సమితి కోఆర్డినేటర్ అశోక్, ఆత్మ చైర్మన్ సు న్నం రాజు, ఎంపీటీసీ తిరుపతి, కోఆప్షన్ సభ్యు డు ఇబ్రహీం, సర్పంచ్‌లు సంధ్య, తిరుపతి రెడ్డి, మల్లేశ్, ఎన్క మల్లయ్య, శివప్రసాద్, జాడి శంక ర్, నాయకులు భీమాగౌడ్, రాంచందర్, ప్రతా ప్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పాప య్య, చీర్ల మొం డన్న నారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.